క్లుప్తంగా

కలెక్టర్‌కు వినతుల వెల్లువ



కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం సహకారనగర్: విద్యాసంస్థల్లో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు కలెక్టర్ వీ.పీ.గౌతమ్ విన్నవించారు. ఈమేరకు నూతన కలెక్టరేట్ (ఐడీఓసీ)లో కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వసతిగృహాలకు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ కోరారు. బీసీ బాలుర వసతిగృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. నాయకులు దీపిక, కరుణ్, రాంబాబు, సాయిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూళ్లను అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్‌లు కలెక్టర్‌కు విన్నవించారు. ఈకార్యక్రమంలో క్రాంతి, సాగర్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం అర్బన్: నగరంలోని కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద అంకమ్మగుడి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము భాస్కర్‌రావు, కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావు, కోశాధికారిగా గుండోజు రామాచారి, కమిటీ సభ్యులుగా దామళ్ళ పాపారావు, మట్టేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

29 జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ టోర్నీ

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని వర్తక సంఘం భవనంలో జాతీయస్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీలను నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గోపతి సైదులు తెలిపారు. ఈనెల 29న గ్రాండ్ చాంపియన్ స్పారింగ్, కటాస్ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులు వివరాల కోసం 99488 35104 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఏఓగా అరుణ నియామకం

నేలకొండపల్లి: మండల వ్యవసాయాధికారిగా అరుణ నియమితులయ్యారు. ఇక్కడ ఏఓగా పని చేసిన నారాయణరావు ఎమ్మెస్సీ అగ్రికల్చర్‌లో సీటు సాధించటంతో మంగళవారం రిలీవ్ అయ్యారు. దీంతో ప్రస్తుతం కూసుమంచి ఏడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఏఓగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను నేలకొండపల్లి ఏఓగా నియమించారు. బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

ఎమ్మెల్సీ కుటుంబానికి విప్ పరామర్శ

తిరుమలాయపాలెం: ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు నిఖిల్ ఇటీవల బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పరామర్శించారు. ఆయన స్వగ్రామమైన మండలంలోని పిండిప్రోలుకు మంగళవారం విప్ రాగా, అఖిల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: నగరంలో వివిధ ప్రాంతాలకు చెందిన గుండెపుడి శేఖర్, డీకొండ మట్టయ్య, కొప్పు రాధాకృష్ణమూర్తి, పేటేటి ధనలక్ష్మి, పొంగుపాటి మోహన్‌రావు, అంబటి సక్కుబాయి, పోలేపల్లి నాగమ్మ మృతి చెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రనిధికి దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్‌వీ ప్రసాద్, అపోలో, అగర్వాల్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్.అనంతపద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు.

పదోన్నతులు కల్పించాలి

ఖమ్మం సహకారనగర్: రాష్ట్రంలో ఏడున్నర ఏళ్ల తర్వాత ఉపాధ్యాయుల పదోన్నతులు చేపడుతున్న నేపథ్యంలో పండిట్, పీఈటీల పదోన్నతులకు ఆటంకంగా ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించి వారికి కూడా అవకాశం ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావులు కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, జీపీఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన హనుమాన్ చాలీసా పారాయణం

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి బాల త్రిపుర సుందరీ ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం సుందర కాండ మహాయజ్ఞం మంగళవారం పూర్ణాహుతితో ముగిసింది. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భార్గవ శర్మ, సాయి రామకృష్ణ, నరసింహాశర్మ, అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు, సంకీర్తనాచార్యులు గొట్టిపర్తి శివాజీ, కేసగాని వెంకటేశ్వర్లు, పోరండ్ల నెహ్రూ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సహవాసం..!

'డబుల్' కాలనీల కష్టాలు

- కనీస వసతులు లేక ఇక్కట్లు
- ప్రహరీల లేక విషపురుగుల సంచారం
- పట్టించుకోని అధికారులు

మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు అనేక సమస్యలు నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి. నిర్మాణాలు పూర్తయిన ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇళ్లు అందజేయగా.. మరి కొన్ని చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి. పూర్తయిన చోట ఇళ్లు కేటాయించినప్పటికీ వాటిలో కనీస వసతులు కల్పించలేదు. దీంతో నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇల్లు వచ్చిందని మురవాలా.. లేక కనీస సౌకర్యాలు లేవని ఏడవాలో తెలియక కాలనీవాసులు అయోమయంలో ఉన్నారు. ప్రభుత్వం చెప్పిన మేరకు ఎక్కడ కూడా కాలనీల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించలేదు.

కూసుమంచి: మండల పరిధిలో ఇప్పటి వరకు 547 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి. మంజూరైన వాటిలో గైగోళ్లపల్లి, జుజుల్‌రావుపేట, నేలపట్ల, చేగొమ్మ, ముత్యాలగూడెం, గురువాయిగూడెం, భగవత్‌వీడు, గట్టుసింగారం, కూసుమంచి, కిష్టాపురం, రాజుపేట, చౌటపల్లి, పాలేరు తదితర గ్రామాల్లో వీటిని నిర్మించారు. కాగా, డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తయిన చోట లబ్ధిదారులకు మంజూరు చేసినప్పటికీ వాటిలో కనీస వసతులు కల్పించకపోవడంతో నానా అగచాట్లు పడాల్సి వస్తోంది.

సౌకర్యాలు కరువు..

ఇక పోతే ఆయా గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో కనీస వసతులు కరువయ్యాయి. డ్రెయినేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ లైన్లు,



గట్టుసింగారంలో డబుల్ బెడ్‌రూం కాలనీ

సీసీ రహదారులు తదితర సమస్యలు కాలనీవాసులను వెంటాడుతున్నాయి. వర్షాకాల సమయంలో కాలనీల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మురుగునీరు బయటకు వెళ్లక దోమలు, ఈగలతో సహవాసం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. పలు చోట్ల రాత్రిళ్లు విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పలుచోట్ల కాలనీలు ఊళ్లకు దూరంగా చేలు, గుట్టల సమీపంలో నిర్మించారు. అంతేకాక కాలనీలకు ప్రహరీలు లేకపోవడంతో విషపు పురుగులు సంచరిస్తూ సమస్యలు తీసుకొస్తున్నాయి. అక్కడక్కడ నీటి సరఫరా సక్రమంగా లేకపోవటంతో సమీప వ్యవసాయ బావులు, బోర్ల వద్ద నీటిని తెచ్చుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమకు వసతులు కల్పించాలని, సమస్యలను తీర్చాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



మేం ఉంటున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల మధ్య సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేయలేదు. అంతేకాక ఇళ్ల ముందు ఎగుడు, దిగుడుగా ఉండటంతో ప్రతీ వానాకాలంలో ఎక్కడికక్కడే నీళ్లు నిలిచిపోయి ఇబ్బంది పడాల్సి వస్తోంది. అధికారులు మా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపాలి.

– దారా చిన్న బాబు, గట్టుసింగారం

నీటి సమస్య తీర్చాలి..



మా డబుల్ బెడ్‌రూం కాలనీలో మంచినీటి ట్యాంకు ఉన్నా పైపులైన్ కనెక్షన్ లేక నీళ్లు రావటం లేదు. దీంతో నానా ఇబ్బంది పడాల్సి వస్తోంది. మా కాలనీకి పక్కన ఉన్న పొలాల రైతులను బతిమిలాడి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. వచ్చే ఎండాకాలం కల్లా.. మా కాలనీకి నీళ్ల సమస్య తీర్చాలి.

– బెల్గిని పార్వతమ్మ, కూసుమంచి

బచ్చోడును మండల కేంద్రంగా చేయాలి



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న కమిటీ సభ్యులు

తిరుమలాయపాలెం: బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బచ్చోడు మండల సాధన కమిటీ సభ్యులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. 20 గ్రామ పంచాయతీలతో బచ్చోడుని మండల కేంద్రంగా చేస్తే ప్రభుత్వ కార్యాలయాలకు భూమి సమస్య కూడా లేదని మంత్రికి వివరించారు. ఈనేపథ్యంలో మండల కేంద్రం ఏర్పాటుకి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆమంచి దయాకర్, వేములపల్లి మల్లికార్జున్, జక్కుల యాదగిరి, గొర్రెపాటి రమేష్, రవీందర్, గొర్రెపాటి దర్గయ్య గండమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



కూసుమంచి: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కూసుమంచి/తిరుమలాయపాలెం: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.శివలింగం, బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులకు ఇళ్ల స్థలాలు, డబులు బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెంటాల యాదగిరి, పోటు నాగేశ్వరరావు, ఎస్.గిరి, కోటయ్య, సత్యనారాయణ, నరహరి, శ్రీధర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికల అభ్యున్నతికి పాటుపడాలి



కూసుమంచి: మాట్లాడుతున్న సంధ్యారాణి

కూసుమంచి/నేలకొండపల్లి: బాలికల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా సంక్షేమాధికారిణి సంధ్యారాణి అన్నారు. మంగళవారం కూసుమంచిలోని జెడ్పీహైస్కూల్‌లో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సమాజంలో బాలికల అభ్యున్నతి కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా.. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడారు. హెచ్‌ఎం రేల విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ మైమూదా, సీడీపీఓ బాల త్రిపుర సుందరి, ఉదయశ్రీ, డీసీపీఓ విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అనిత, వైస్ ప్రిన్సిపాల్ మాధవరావు, మాధవి, అనిత, కోటమ్మ, జానకిరామారావు, శ్రీనివాస్, వెంకటరాజం పాల్గొన్నారు.

టీఆర్‌ఏ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 28న నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జయప్రదం చేయాలని తెలంగాణ రియల్టర్ అసోసియేషన్ జిల్లా కమిటీ(టీఆర్‌ఏ) ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో తెలంగాణ రియల్టర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ.. తమ సంఘం రియల్టర్లు, ఏజెంట్ల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి ఐడీ కార్డు, రూ.2 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్నం వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి ఏలూరి రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటేపల్లి జనార్దన్‌రావు, జిల్లా ప్రచార కార్యదర్శి మాతంగి అనిల్‌కుమార్, జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షుడు బానోత్ సత్యం, జిల్లా కోశాధికారి బుర్రా సురేష్ బాబు, మహిళా అధ్యక్షురాలు మందా ఉషారాణి, జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్, శ్రీనివాసరావు, ఆనందరావు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. లక్ష విరాళం

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న షిర్డీ సాయి బాబా దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన సాయి భక్తుడు రావెళ్ల కృష్ణారావు రూ.1 లక్ష విరాళం అందించారు. మందిరంలో మార్బుల్ ఏర్పాటు కోసం అందించినట్లు దాత తెలిపారు. మందిరంలో నిర్మాణంలో పాలుపంచుకున్న కృష్ణారావు కుటుంబం సభ్యులను మందిరం కమిటీ అభినందించారు.

రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక పాఠశాలకు వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.15 వేలు ఆర్థిక సాయమందించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిమిత్తం పాఠశాలలో ఉండి చదువుకునేందుకు అల్పాహారం కోసం ఈ వితరణ అందించామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్లు వంకాయలపాటి సురేష్, కిరణ్, గ్రామ సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, హెచ్‌ఎం అనితాదేవి, ఎస్‌ఎంసీ చైర్మన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

'బ్లూమింగ్ మైండ్స్'లో ఆరెంజ్ కలర్ డే వేడుకలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్ సెంట్రల్ స్కూల్, కాలేజీలో మంగళవారం ఆరెంజ్ కలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఆరెంజ్ కలర్ దుస్తులు ధరించి అదే కలర్‌లో ఉండే వస్తువులు, కూరగాయలు, ఫలాలను ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్ రెడ్డి ఆరెంజ్ కలర్ ప్రాధాన్యతను వివరించగా.. పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



కుర్చీలు వితరణ చేసిన క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని త్రీటౌన్ గాంధీ నగర్ అంగన్‌వాడీ సెంటర్–3లో పిల్లలకు సౌకర్యార్థం క్లబ్ సభ్యులు 15 కుర్చీలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పాయల నాగేశ్వరరావు, కార్యదర్శి మాటేటి రవికుమార్, పూర్వ అధ్యక్షులు డాక్టర్ డీపీసీ రావు, కలవకుంట్ల గోపాల్‌రావు, కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, వేముల హనుమంతరావు, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, వీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యాలయానికి బెంచీలు..

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల కేజీబీవీ విద్యాలయానికి శ్రీసిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు 50 బెంచీలను వితరణ చేశారు.కార్యక్రమంలో జీసీడీఓ ఉదయశ్రీ, పుణ్యవతి, ఎస్‌ఆర్‌ఐ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం..

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడి గ్రామ ఉపసర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు గత ఆరేళ్లుగా కుల, మతాలకతీతంగా మృతిచెందిన కుటుంబాలకు బియ్యం వితరణ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఓ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు.

సంతకాల సేకరణ



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాయల నాగేశ్వరరావు

నేలకొండపల్లి: పోలీస్ నియామకాల్లో అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు మాట్లాడగా.. ఇటీవల చైతన్య కాలేజీలో ప్రమాదవశాత్తు గాయపడ్డ చైతన్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, తోళ్ల బుచ్చాలు, అనంతు సత్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీతిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో 'రాయల' పూజలు..

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీ గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు తదితరులు ఈ వేడుకలో పాల్గొని పూజలు నిర్వహించారు.

ఎంపీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

ఖమ్మంరూరల్/ఖమ్మంఅర్బన్: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో, నగరంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. సంఘం అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ నాయకుడు వేముల రవికుమార్ వెంపటి రవి, కాపు సంఘం నాయకులు ఎం.నరేష్, ఉపేందర్, వి.భుజంగరావు, లింగయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో కరాటే శిక్షణ

ఖమ్మం స్పోర్ట్స్: రాము కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణను ప్రారంభించారు. ఇందిరానగర్, రోటరీనగర్ వెలుగుమట్ల పాఠశాలల్లో బాలికలకు ఆత్మ రక్షణ కోసం ఈ శిక్షణ ప్రారంభించినట్లు కరాటే మాస్టర్ జి.రాము తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.హరీష్, బి.నానాజీలు పాల్గొన్నారు.

కేజీబీవీలో..

రఘునాథపాలెం: రఘునాథపాలెం కేజీబీవీలో జాతీయ బాలికా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు స్పెషల్ ఆఫీసర్ వై.లత తెలిపారు. విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటంతో పాటు రక్షణ కోసం కరాటే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకుడు గఫూర్ ఖాన్, రెహానాబేగం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు తగ్గించాలని ధర్నా

నేలకొండపల్లి: విద్యుత్ వినియోగదారులపై అదనంగా మోపుతున్న ఏసీడీ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బోదులబండలో పొట్టపింజర అంజయ్య అనే నిరుపేద పెంకుటిల్లుకు రూ.1,810 బిల్లు ఎలా వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంఘం నాయకులు కేవీ.రెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు, ఏటుకూరి రామారావు, మందడపు మురళీ, లక్ష్మి, బేబిరాణి, రమాదేవి, మహమ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నేత మృతి

ఖమ్మంరూరల్: తెలంగాణ ఉద్యమ నేత వనిగండ్ల నర్సింహారావు(85) మండలంలోని పెదతండాలోని ఆయన మనవడు తెలంగాణ ఉద్యమ నాయకులు పొనుగోటి సంపత్ స్వగృహంలో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని డాక్టర్ చెరుకు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్యలు సందర్శించి నివాళులర్పించారు. నాయకులు ఎ.మధు, ఎం.శ్రీనివాస్‌రావు, బీసీ జేఏసీ చైర్మన్ రామారావు, రామాంజనేయులు, శేఖర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు నివాళి

నేలకొండపల్లి: ఇల్లెందు మండలం కొటిలింగాల వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వరంగల్ ఫొటోగ్రాఫర్ల ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, కొమ్మూరి నరేష్, వల్లాల ఉపేందర్, జెర్రిపోతుల సత్యనారాయణ, కొత్తకుండ వెంకటేష్, రామగిరి రవి, మౌలానా, నాగరాజు, ఉదయ్, జనార్దన్‌రావు, జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. పెవీలియన్ గ్రౌండ్ నుంచి వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి మయూరిసెంటర్, బస్టాండ్, వైరారోడ్, జెడ్పీ మీదుగా కలెక్టరేట్ చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కళాశాలల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, నాయకులు రమణకుమార్, రమేష్, బ్రహ్మం అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ రహస్య ఎజెండా ప్రకారంగా ముస్లిం, మైనార్టీలపై తప్పుడు కేసులు పెట్టి, వారి ఇళ్లపైకి బుల్డోజర్లను ప్రయోగిస్తున్నాయని తన్జీమ్–ఎ–ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి మహ్మద్ సలాం అన్నారు. మంగళవారం ఖమ్మంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్ర కమిటీ సమావేశంలో ప్రధాని మోదీ ఓట్ల కోసమే ముస్లిం, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పడం సరికాదన్నారు. ఓట్ల రాజకీయాల కోసం మైనార్టీలు బలికావొద్దన్నారు. ఈ సమావేశంలో ఎస్‌కె.సైదా, ఎండీ రహమాన్, ఎస్‌కె. చాంద్, ఎస్‌కె. రహమాన్, ఎస్కే అక్రమ్, యాకూబ్, ఖాసిం పాషా తదితరులు పాల్గొన్నారు.

'పరీక్ష పే' పోటీలు

నేలకొండపల్లి: ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లిలోని వసుంధర కాలేజీలో మంగళవారం విద్యార్థులకు పేయింటింగ్, ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించగా.. బీజేపీ మండల అధ్యక్షుడు మన్నె కృష్ణారావు మాట్లాడారు. ఈ నెల 27న నిర్వహించే ఆరో విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సందర్శన




వివరాలు తెలుసుకుంటున్న రాంబాబు

నేలకొండపల్లి: మండలంలోని నేలకొండపల్లి, బోదులబండ కంటి వెలుగు కేంద్రాలను మంగళవారం కంటి వెలుగు ప్రోగ్రాం జిల్లా అధికారి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందిని సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ కె.జమలారెడ్డి, వైద్యులు మణిబాబు, గీత, పీహెచ్‌ఎన్‌లు దుర్గ, వాణి పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం..

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ బోడ మంగీలాల్, గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయారం, ఎంపీఓ రాజేశ్వరి ఎంపీటీసీ గోళ్ల రేణుక, ఉపసర్పంచ్ పచ్చిపాల మల్సూర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.


విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్

ఖమ్మంమయూరిసెంటర్: రానున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు టి.ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంచికంటి భవనంలో జరిగిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ రానురాను క్రమంగా తగ్గుతూ వస్తోందని, ఈసారైనా30% వరకు నిధులు కేటాయించాలన్నారు. అంతేకాక నూతన గురుకులాలు, హాస్టళ్ల సొంత భవనాలకూ నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్స్, మెస్ ఛార్జీలు కేటాయింపు లేకపోవడం, మధ్యాహ్న భోజనం కోసం నిధులు ఇవ్వకపోవడం లాంటి వాటికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్, నాయకులు సాయి, హనుమంతరావు, వెంకటసాయి పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు



మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టర్లు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో మేయర్ నీరజ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేఎంసీలో మేయర్ చాంబర్‌లో అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది మేయర్ నీరజను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ పాతిమా జోహర, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మేనేజర్ విజయానంద్, టీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, రాపర్తి శరత్, ఈఈ కృష్ణలాల్, డీఈలు రంగారావు, స్వరూపరాణి, నవ్యజ్యోతి, ఏసీపీ వసుంధర, ఆర్‌ఓ జి.శ్రీనివాసరావు, ఆర్‌ఐలు కె.శ్రీనివాస్, లోకేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.